నేటి దినపత్రిక
# సూర్య
సోమవారం 29
జనవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# ఇదొక.. చెత్త ప్రభుత్వం

- ఇక 72 రోజుల్లో భస్మం కాక తప్పదు
- ఐదేళ్లలో బెదిరింపులు.. కబ్జాలు.. దోపిడీలు
- మీ జీవితాల్లో మార్పు రావాలంటే టిడిపి, జనసేనలను గెలిపించండి
- టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పిలుపు





**నెల్లూరు, మేజర్ న్యూస్** రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం సాగుతుందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దుయ్యబట్టారు. ఆదివారం స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు వైకాపా ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. నెల్లూరు జిల్లా ఉద్యమాలకు పురిటి గడ్డ అని పేర్కొన్నారు. సింహపురి నుండే ప్రభుత్వంపై తిరుగుబాటు ఉద్యమం మొదలుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వం చేపట్టిన నాటినుండి అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలు, బెదిరింపులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఇలాంటి ప్రభుత్వాన్ని తన చరిత్రలో చూడలేదని చెప్పారు. రాష్ట్రంలో రైతులు, నిరుద్యోగులకు ఒరిగిందేమీ లేదన్నారు. సామాన్యుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్ అబద్ధాలు చెప్పడంలో పీహెచ్డీ చేశారని విమర్శించారు. పేద ప్రజలకు న్యాయం జరగాలంటే టిడిపి, జనసేన కూటమిలను గెలిపించాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

**- ఆ ఎమ్మెల్యే ఒక డేకాయిట్**

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైకాపా ఎమ్మెల్యేలపై విమర్శలు చేశారు. కావలిలో అరాచక పాలన సాగుతుందన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా దోపిడీ జరిగిందని ఆరోపించారు. ఎమ్మెల్యే ఒక డెకాయిట్ అని దుయ్యబట్టారు. కోవూరులో

మిగతా 2లో

## ఆరోపణలు చేసి పారిపోయే పిరికిపంద చంద్రబాబు

- వ్యవసాయంపై చర్చించే దమ్ము ఉందా
- రా కదలిరా సభ అట్టర్ ఫ్లాప్
- వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడం అనంతరం పారిపోవడం టిడిపి అధినేత చంద్రబాబుకు అలవాటుగా మారిపోయిందని రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు నగరంలోని క్యాంప్ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడుతూ వ్యవసాయంపై ఆరోపణలు చేసి పారిపోయే పిరికిపంద చంద్రబాబు అని విమర్శించారు. నెల్లూరు నగరంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించిన రా కదలిరా సభ అట్టర్ ఫ్లాప్ గా మిగిలిపోయిందని మంత్రి కాకాని వ్యాఖ్యానించారు. పట్టుమని 5 వేల మంది కూడా హాజరు కాలేదన్నారు. తన హయాంలో

మిగతా 2లో

## నెల్లూరు జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాథ్ బదిలీ

- నూతనంగా ఆదర్శ్ రాజేంద్రన్ నియామకం



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** నెల్లూరు జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాథ్ బదిలీ అయ్యారు ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయనను డిజాస్టర్ మేనేజ్మెంట్ విభాగం డైరెక్టర్ గా నియమించారు. కూర్మానాథ్ స్థానంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ను నియమించారు.

# చంద్రబాబు మాటలు నమ్మవద్దు : ఎంపీ ఆదాల

- ఆరిపోయే దీపం చంద్రబాబు... వెలుగునిచ్చే సూర్యుడు జగనన్న : ఎంపీ ఆదాల
- 14 ఏళ్ల సీఎంగా ఉన్న చంద్రబాబు రాష్ట్రానికి చేసింది ఏమీ లేదు : ఎంపీ ఆదాల
- యువత చూపు వైఎస్ఆర్సిపి వైపు : ఎంపీ ఆదాల
- సీఎం జగనన్న సంక్షేమం, అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కావడం శుభపరిణామం : యంపి ఆదాల
- ఎంపీ ఆదాల సమక్షంలో గుంటక వంశీ ఆధ్వర్యంలో భారీగా యువకులు వైసీపీలో చేరిక



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్ :** చంద్రబాబు నాయుడు చెబుతున్న మాటలన్నీ పక్క మోసపూరిత మాటలని ఆయన మాటలు ప్రజలు నమ్మవద్దని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి ఆదాల ప్రభాకర్ రెడ్డి సూచించారు. 14 సంవత్సరాల పాటు రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన చంద్రబాబు నాయుడు చేసింది ఏమీ లేదని, ప్రజలను మోసపూరితమైన మాయ మాటలతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. చంద్రబాబు నాయుడు ఆరిపోయే దీపం లాంటి వ్యక్తి అని సీఎం జగన్మోహన్ రెడ్డి వెలుగునిచ్చే సూర్యుడు లాంటి వాడని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. చంద్రబాబు నాయుడు మాయమాటలు నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దని ఎంపీ ఆదాల విజ్ఞప్తి చేశారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తూ, రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు అడుగులు వేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ఈ మేరకు ఆదివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని 12వ డివిజన్ ధనలక్ష్మీపురంలో వైఎస్ఆర్సిపి యువనేత గుంటక వంశీ ఆధ్వర్యంలో భారీగా యువకులు వైఎస్సార్సీపీలో చేరేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి

మిగతా 2లో

# చంద్రబాబు మాటలు నమ్మవద్దు : ఎంపీ ఆదాల

నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది యువకులు, టిడిపి జనసేన పార్టీల నుంచి వైఎస్ఆర్సిపి యువ నాయకులు గుంటక వంశీ ఆధ్వర్యంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సిపిలో చేరారు. వైఎస్ఆర్సిపిలో చేరేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులను ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆప్యాయంగా పలకరించి వైస్సార్సీపీ జండా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై భారీ సంఖ్యలో యువకులు వైఎస్ఆర్సిపిలో చేరడం సంతోషమన్నారు. వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు ఏ ఒక్కరికి భయపడాల్సిన అవసరం లేదని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. మనం తప్పు చేయకుండా ప్రత్యర్థులను ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగాలని, అందుకు తామందరం వైఎస్ఆర్సిపి సైన్యానికి అండగా ఉంటామని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మాల్లెం సుధీర్ కుమార్ రెడ్డి, సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, ఏఎంసీ మాజీ చైర్మన్ యేసు నాయుడు, కార్పొరేటర్ ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, జిల్లా వైఎస్ఆర్సిపి ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, పాలకుర్తి రవికుమార్, టీవీఎస్ కమల్, రాచర్ల వెంకట కుమార్, లంకా రామ శివారెడ్డి, బెజవాడ మేఘనాథ్ సింగ్, వేలూరు శ్రీధర్ రెడ్డి, పాతపాటి పుల్లారెడ్డి, రొంపిచర్ల సుబ్బారెడ్డి, పాశం తిరుపతి, వేమిరెడ్డి మల్లికార్జునెడ్డి, వై శ్రీనివాసులు రెడ్డి, కొండేటి నరసింహారావు, బెల్లంకొండ వెంకయ్య, అశోక్ దాస్ తదితరులతోపాటు వందలాది మంది యువకులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు,.

# లక్ష్యలు వెచ్చించడంతో సరి...








## -లక్ష్యంగురించి యోచించడం లేదుమరి....

ఆత్మకూరు,మేజర్న్యూస్: ఆత్మకూరులో అవసరమున్న కార్యాలయాలకు, సిబ్బందికి భవనాలు, క్వార్టర్లు ఉండవు, అక్కరలేని చోట్ల భవనాలు నిర్మిస్తారు, నిర్మించిన భవనాలు వినియోగంలో లేకున్నా పట్టించుకోరు అనేది సర్వసాధారణమైంది. లక్షల రూపాయలు వెచ్చించడమే తప్ప వాటిని వినియోగిస్తున్నారా లేదా, లక్ష్యం నెరవేరుతుందాలేదా, వినియోగించకుంటే కారణాలు ఏమిటి, అక్కరలేకుంటే ఎందుకు నిర్మించారు అనే విషయాలగురించి పాలకులు కానీ, ఉన్నతాధికారులు కానీ ఏమాత్రం పట్టించకునే పరిస్థితే లేదు. నివాసాలకు నిర్మాణాభవనాలు లేక పలువురు ఇబ్బందిపడుతుండగా నిర్మించిన ఇళ్ళలో ఉద్యోగులు చేరకుండా నిరుపయోగమవుతున్న దృశ్యాలు పలుచోట్ల దర్శనమిస్తుంటాయి. అలాంటి ఆత్మకూరు ఫారెస్ట్ కార్యాలయం వద్ద, నెల్లూరుపాళెం వద్ద శిధిలమవుతూ దర్శనమిస్తున్నాయి. 1978లో నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం చెక్‌పోస్ట్ వద్ద 10లక్షల రూపాయల వ్యయంతో క్వార్టర్లు నిర్మించారు. అప్పటి అటవీశాఖ కన్సర్వేటర్ సి.మురళీధరరావు, డిఎఫ్‌వో ఎస్.ఎస్.శ్రీధర్‌ల చేతులమీదుగా ఈ క్వార్టర్లను ప్రారంభించారు. సర్వాంగ సుందరంగా ఈ భవనాలు నిర్మించగా ఒక్కరోజు కూడా ఉద్యోగులు అక్కడ నివాసాలున్న పాపానపోలేదు. అప్పటి అటవీక్షేత్రాధికారి సి.వేణుగోపాల్‌రావు ప్రత్యేకంగా కృషి చేసి ఈ భవనాలను మంజూరు చేయించారు. ఇక ఆత్మకూరు పట్టణంలోని అటవీకార్యాలయంలో కూడా అధికారులకు, సిబ్బందికి క్వార్టర్లు నిర్మించారు. అప్పట్లో అధికారులు మాత్రం ఒకరిద్దరు నివాసాలుండేవారు సిబ్బందిమాత్రం ఇక్కడ నివాసాలున్న దాఖలాలు లేవు. ఏదేమైనా లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన క్వార్టర్లు మాత్రం నిరుపయోగమై శిధిలమయ్యా.యి. ఆ భవనాలకు మరమ్మత్తులు చేయించి వినియోగంలోకి తెచ్చేందుకు ఎవరూ కృషిచేయలేదు. పూర్తిగా శిధిలమై లక్షలాది రూపాయల వ్యయం బూడిదలో పోసిన పన్నీరుచందంగా ఉంది. కనీసం ఆ భవనాలను తొలగించి స్థలాలు చదునుచేసి నూతనంగా క్వార్టర్లు నిర్మించే చర్యలు తీసుకోవడం లేదు. నిర్మిస్తే అక్కడ సిబ్బంది నివాసాలుంటారన్న భరోసా లేనందునే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎవరి వ్యాఖ్యలు ఎలా ఉన్నా ప్రభుత్వపరంగా ఏదోఒక చర్యలకు దృష్టిసారించాల్సిన అవసరం మాత్రం ఉంది.

# ఇదొక.. చెత్త ప్రభుత్వం

కూడా పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతుందని, అక్కడ ఎమ్మెల్యే పనితీరును ఆయన తప్పు పట్టారు. ఎమ్మెల్యే సొంత తమ్ముడు ఇవ్వద్దని చెప్పడం ఆయన అవినీతికి నిదర్శనం అన్నారు. నెల్లూరు సిటీ, సర్వేపల్లి, ఆత్మకూరు ఎమ్మెల్యేలను కూడా చంద్రబాబు వదల్లేదు. వచ్చేది టిడిపి, జనసేన ప్రభుత్వమని ఆయన ఆశ భవనం చేశారు. ప్రభుత్వం వచ్చాక అన్ని లెక్కలు తెలుస్తామని చంద్రబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, మాజీ కేంద్ర మంత్రి పనబాక లక్ష్మి ,మాజీమంత్రులు పొంగూరు నారాయణ, సోమి ఒడ్డి చంద్రమోహన్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఆనం రామనారాయణ రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్, జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి, టిడిపి నాయకులు కావ్య కృష్ణారెడ్డి, పసుపులేటి సుధాకర్, మాలయ మాలేపాటి సుబ్బానాయుడు, పనబాక కృష్ణయ్య, చంచల్ బాబు యాదవ్, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు చేసి పారిపోయే

# పిరికిపంద చంద్రబాబు

విత్తనాల కోసం క్యూలో రైతులు చనిపోయింది వాస్తవం కాదా అంటూ చంద్రబాబును ప్రశ్నించారు. దమ్ముంటే వ్యవసాయంపై చర్చకు రావాలని మంత్రి కాకానికి సవాలు విసిరారు. రైతులకు చెల్లించాల్సిన బీమాని కూడా అవసరాలకు వాడుకున్నది చంద్రబాబు అని ధ్వజమెత్తారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు కూడా బీమా పరిహారం కొట్టిన నీచుడు చంద్రబాబు అని విమర్శించారు.
పవన్ కళ్యాణ్ తన పార్టీని పణంగా పెట్టి చంద్రబాబు పూనుకున్నాడని విమర్శించారు. 2019 ఎన్నికల ఫలితాలు 2024 లో కూడా పునరావృతం అవుతాయని వ్యాఖ్యానించారు.

## రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే ధ్యేయంగా

## పనిచేస్తున్న సీఎం జగన్



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....**రాష్ట్రంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. అభివృద్ధి అంటే రోడ్లు వేసే పరిస్థితి కాదని, ప్రజలందరికీ నాణ్యవంతమైన విద్య వైద్య సౌకర్యాలతోపాటు సౌకర్యవంతమైన వసతులను కల్పించడమేనని, ఆ దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అడుగులు ముందుకు వేస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా రాష్ట్రంలో సుపరిపాలన సాగిస్తున్నారని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రశంసించారు. నాడు నేడు ద్వారా పేద మధ్యతరగతి పిల్లలకు నాణ్యవంతమైన విద్యను అందిస్తూ, పిల్లలకు ఏవి అవసరమో, అటువంటి విద్యకు అవసరమైన విద్య సామగ్రిని ఉచితంగా సకాలంలో అందిస్తూ ఇంగ్లీష్ మీడియం చదువులను అందిస్తున్న ఘనత భారతదేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవాలని మంచి సంకల్పంతో ఐదు లక్షల రూపాయలు పరిమితి ఉన్న వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని ఏకంగా 25 లక్షల రూపాయలకు పెంచిన సాహసనిర్ణయాన్ని తీసుకున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ ఏసు నాయుడు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ సిహెచ్ హరిబాబు యాదవ్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, రూరల్ పార్టీ అధికార ప్రతినిధి, లంక రామశివారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పాశం శ్రీనివాస్, మల్లు సుధాకర్ రెడ్డి, వేలూరు శ్రీధర్ రెడ్డి, పాశం తిరుపతి, వై శ్రీనివాసులు రెడ్డి, కొండేటి నరసింహరావు వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

### రా కదలిరా కార్యక్రమానికి తరలిన తెలుగుదేశం నేతలు



**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరులో ఆదివారం తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరుగనున్న రా కదలిరా కార్యక్రమానికి వింజమూరు నుండి తెలుగుదేశం నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకట రామారావు ఆదేశాలతో వింజమూరు మండల కన్వీనర్ గొంగటి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో వివిధ వాహనాలలో ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు జిల్లా తెలుగుదేశం కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు యాదవ్ పట్టణ అధ్యక్షులు కోడూరు నాగిరెడ్డి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా గూడా నర్సారెడ్డి గురజాల వాసు నాయుడు కొండపల్లి వెంకటేశ్వర్ నాయుడు నూతలపాటి జయలక్ష్మి తిరుపతి ఆచారి ఆరి కొండ శ్రీనివాసులు గంగ పట్ల వెంగయ్య గంగపట్ల హాజరత్ వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

### వాక్శుద్ధి గలవారే బ్రహ్మజ్ఞాని: పుత్తూరు పిరమిడ్ మాస్టర్ రవిరాజ్



**వింజమూరు మేజర్ న్యూస్** మన వాక్శుద్ధి ద్వారా మాత్రమే. జ్ఞానము యొక్క అవగాహన కలుగుతుందని ప్రతి ఒక్కరూ అఖండమైన ధ్యాన సాధన ద్వారా వాక్ శుద్ధిని పెంపొందించుకోవాలని పుత్తూరు సీనియర్ పిరమిడ్ మాస్టర్ రవిరాజు అన్నారు. వింజమూరులోని శ్రీ వేదవ్యాస వశిష్ట పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రం నందు ఆదివారం – ఆత్మ జ్ఞానం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని అద్భుతమైన, సరళమైన, అనుభవంతో కూడిన ఆత్మజ్ఞానం అందించారు. శాకాహారం యొక్క ప్రాముఖ్యతను గూర్చి తెలియజేస్తూ, కరపత్రాలు పంచుతూ, నినాదాలు ఇస్తూ పిరమిడ్ నగర్, పోలేరమ్మ గుడి బజారు ,వైశ్య బజారు, ఎర్రబల్లి పాలెం వీధుల మీదుగా మహాకరుణ శాకాహార ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన ధ్యానులందరికీ తోగట పాలెం గ్రామానికి చెందిన రామలక్ష్మమ్మ గారు రుచికరమైన ,శుచికరమైన మధ్యాహ్నం ధ్యాన ప్రసాదం అందించారు. జ్ఞానమే దివ్య సంపద అని ,ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని దీనికి సరైన మార్గమే ధ్యాన సాధన అని, ధ్యానము ద్వారా ఎన్నో రకాల లాభాలు పొందిన విషయాలన్నీ చక్కగా వివరించారు. పౌర్ణమి, అమావాస్య దినాలలో పిరమిడ్, ప్రకృతి ఒడిలో, యోగుల సమాధుల దగ్గర ఎక్కువగా ధ్యాన సాధన చేయాలని ఆయన ఉద్బోధించారు .ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, రవిచంద్ర, మహేశ్వర, హజరత్, తిరుపతిరావు , ఆచారి, కృష్ణారెడ్డి ,మాల్యాద్రి, రాజేశ్వరి, సుప్రజ ,పద్మ ,కృష్ణవేణి ఇంకా 50 మంది ధ్యానులు పాల్గొన్నారు

### మడియాల స్వామి పొంగళ్ల కార్యక్రమం పాల్గొన్న కావ్య.



**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలో ఆదివారం 16వ వార్డులో బాలకృష్ణారెడ్డి నగర్ లోని మడియాల స్వామి వారి పొంగళ్ళ ల కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నాయకులు కావే కృష్ణారెడ్డి పాల్గొన్నారు .అక్కడ రజిక సోదరి సోదరమణులు ఘనస్వాగతం హారతులతో పలికారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రగతికి మెరుగు విజయానికి పరుగు ప్రేరణ పునఃశ్చరణ తరగతులలో వై వెంకటయ్య

**వింజమూరు మేజర్ న్యూస్** పదవ తరగతి విద్యార్థులలో ప్రగతి మెరుగుపదంగా ఉండాలని అదేవిధంగా విజయం పరుగులు తీయాలని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వై వెంకటయ్య పేర్కొన్నారు వింజమూరులోని వై ఆర్ జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రేరణ పునఃచరణ తరగతులలో భాగంగా ఆయన తో పాటు ఏబిసి అధికారి కే సుధాకర్ ముఖ్య అతిథి లు గా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి నెలలో జరగనున్నాయని ఆ పరీక్షలలో విద్యార్థులు అందరూ విజయం సాధించాలని ఆకాంక్షించారు పాఠ్యాంశాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని చదివి పునఃశ్చరణ చేసుకోవాలన్నారు అప్పుడే అవి జ్ఞాపకం ఉంటాయని తెలిపారు ప్రభుత్వం విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం అనేక పథకాలను అమలు చేస్తుందని విద్యా దీవెన వసతి దీవెన ఫీజు రియంబర్స్మెంట్ తదితర పథకాలను అమలు చేస్తూ విద్యకు కృషి చేస్తుందని వారు అన్నారు అలాగే విద్యార్థుల మానసిక ఉల్లాసం కోసం ఆడుదాం ఆంధ్ర అనే పేరుతో క్రీడలను ప్రోత్సహించి వాటి అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు ప్రతి పాఠ్యాంశాన్ని క్షుణ్ణంగా ఉపాధ్యాయులు బోధించిన అంశాలను మననం చేసుకుంటూ పదేపదే చదువుతూ రాస్తూ ఉండాలన్నారు తినగా తినగా వేపాకు తీయనవుతుందని చదవగా చదవగా మనసు ఎక్కుతుందని ఉదాహరణగా తెలియజేశారు కావున విద్యార్థులందరూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు అక్కడో ఎక్కడో లేదు మనలోనే అంతా ఉంది అని వివేకానందుడు అన్నట్లుగా మన మనసు పెట్టి చదివితే అంతా మనదే అవుతుందన్నారు కావున విద్యార్థులకు కృషి పట్టుదల ఏకాగ్రత లక్ష్యం అవసరమని ఆ లక్ష్యసాధనకు ఇవన్నీ సహకరిస్తాయని తెలిపారు







అంతేకాకుండా మాదిరి ప్రశ్నాపత్రాలను పరిశీలించి అవి ఏ మాదిరిగా వచ్చి ఉన్నాయో మనం ఎలా సిద్ధం కావాలో అర్థం చేసుకుని ముందుకు సాగాలన్నారు ప్రతి విద్యార్థి కూడా గత లక్ష్యాన్ని అధిగమించి నూతన అధ్యాయాన్ని సృష్టించాలని ఆయన విద్యార్థులను కోరారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభరావు సంక్షేమ అధికారుల అసోసియేషన్ సెక్రటరీ ఏ సాల్మన్ రాజప్రియ అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం రవికుమార్ స్థానిక సంక్షేమ అధికారులు పి వెంగళరావు షేక్ రియాజ్ శ్రీలత మరియు కావలి డివిజన్లోని వసతి గృహ సంక్షేమ అధికారులు అందరూ పాల్గొన్నారు

# ఒక్క ఎకరా కూడా ఎండకుండా సాగునీరు అందిస్తాం...



ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్.మేకపాటి రాజగోపాల్ రెడ్డి..

**సంగం.((మేజర్ న్యూస్.).** ఒక్క ఎకరా కూడా ఎండకుండా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్,మేకపాటి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగాసంగం లోని కావలి కాలువను ఉదయగిరి నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డిఆదివారం సందర్శించారు.

జలదంకి మండల రైతుల సాగునీరు పెంపు విషయం పై స్థానిక ఇరిగేషన్ అధికారులతో చర్చించారు.అనంతరం ఇరిగేషన్ ఎస్ఈ, ఈఈ తో ఫోన్ లో మాట్లాడారు. తమ నియోజకవర్గ పరిధిలో ఉన్న జలదంకి మండల రైతులకు సాగునీరు పెంచాలని ఆయన అధికారులను కోరారు. స్పందించిన ఇరిగేషన్ అధికారులు రైతులు ఇబ్బందులు పడకుండా వెంటనే రేపటినుండి సాగునీటి విడుదల పెంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక్క ఎకరా కూడా ఎండకుండా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.రైతుల కళ్ళల్లో ఆనందం చూడటమే సీఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కంటైనర్ టెర్మినల్ తరలి పోతుందంటూ దుష్ప్రచారం.

### పోర్టు సీఈఓ జిజేరావు వెల్లడి.

**ముత్తుకూరు జనవరి 28 (మేజర్ న్యూస్** )ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ తన కంటైనర్ కార్యకలాపాలను మూసివేస్తుందని దుష్ప్రచారం చేస్తున్నట్లు ఈ ప్రచారాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని కృష్ణపట్నం పోర్టు భూభాగంలో ఎట్టి పరిస్థితుల్లో కూడా కంటైనర్ వ్యవస్థను మూసివేసే ప్రసక్తే లేదని అదాని కృష్ణపట్నం పోర్టు సీఈవో జి జే రావు స్పష్టం చేశారు. ఆదివారం కృష్ణపట్నం పోర్ట్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ దుష్ప్రచారంపై సమావేశం నిర్వహించి వాస్తవ విషయాలు వెల్లడించారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ విభాగాన్ని కట్టుపల్లి పోర్టుకు మారుస్తున్నట్లు వచ్చిన కథనాలు ఎంత మాత్రం నిజం కాదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని ఓడరేవులు మరియు ప్రత్యేక ఆర్థిక మండలి గత కొన్ని సంవత్సరాలుగా అద్భుతమైన వృద్ధి సాధిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదాని కృష్ణపట్నం పోర్టు కూడా వృద్ధి వాటాలో తన వ్యాపారాన్ని క్రమంగా పెంచుకుంటూ ఉంది మా కంటైనర్ కార్యకలాపాలను కొనసాగిస్తున్నామని మరియు రాబోవు సంవత్సరాలలో వాటిని మరింత బలోపేతం చేస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అదాని కృష్ణపట్నం పోర్టు అదాని గ్రూపులో చాలా ప్రధానమైన పోర్టు ప్రతి ఏడాది తన కార్యకలాపాలను విస్తరించడంతోపాటు మరింత బలోపేతం చేయడం నిరంతరం దృష్టిసారిస్తున్నట్లు ఆయన వివరించారు. భవిష్యత్తులో కూడా



కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. అదాని గ్రూపులో ఉద్యోగుల ద్వారా నడిచే సంస్థని అందువలన ఉద్యోగులను తొలగించడం లేదు అన్నారు.ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం మోడల్ లో భాగంగా మేము ప్రభుత్వానికి ఆదాయ వాటాను క్రమం తప్పకుండా చెల్లించడం జరుగుతుందని వివరించారు.ఆదాని కృష్ణపట్నం పోర్టు ఆంధ్ర ప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి తోడ్పడుతూ ఉందన్నారు కృష్ణపట్నం పోర్టు అంతర్జాతీయ ప్రమాణాలతో అన్ని వాతావరణ స్థితిలో పోర్ట్ తన సేవలను అందిస్తుంది కృష్ణపట్నం పోర్టు లోతైన నౌకాశ్రయం దీంతో పెద్దపెద్ద నౌకలు పోర్ట్ లో కార్యకలాపాలు నిర్వహించేందు కు అనువైన పోర్టు ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రైలు రోడ్డు మార్గాలకు అనువైన పోర్ట్ ని ఆయన వివరించారు. ఎట్టి పరిస్థితుల లోను కంటైనర్ టెర్మినల్ ను తరలించే ప్రసక్తే లేదని మరొక్కసారి మీ ద్వారా తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## కత్తితో దాడి భార్య మృతి మరో మహిళకు తీవ్ర గాయాలు





**తిరుపతి జిల్లా ఓజిలి సూర్య మేజర్ న్యూస్** భార్యపై భర్త కత్తితో దాడి చేసిన సంఘటనలో భార్య మృతి చెందింది. అడ్డొచ్చిన మరో మహిళకు తీవ్ర గాయాలు చోటు చేసుకున్న సంఘటన ఆదివారం ఓజిలి మండల పరిధిలోని వీర్లగునపాడు గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఓజిలి మండల పరిధిలోని వీర్లగునపాడు గ్రామం బర్రెల బొంద వద్ద కట్టెలకు వెళ్లిన వల్లూరు దొరసానమ్మ భర్త శివ ఆమెపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. దాడిలో దొరసానమ్మ మృతిచెందగాఅడ్డొచ్చిన మంజులమ్మకు తీవ్ర గాయాలు చోటు చేసుకోవడంతో వైద్య సేవలు నిమిత్తం నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న నాయుడుపేట రూరల్ సీఐ .డి జగన్మోహన్ రావు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు పరచి దర్యాప్తు చేయడమైనది.

### జనసేన అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలి.

### -ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం.

**నెల్లూరు మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికలలో జనసేన అభ్యర్థులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం పేర్కొంది. నెల్లూరు నగరంలోని స్థానిక రాయల్ పార్క్ హొటల్ లో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభిమాన సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత రాజకీయాల నేపథ్యంలో రాష్ట్రానికి నూతన పరిపాలన అందించే దిశగా జనసేన తెలుగుదేశం పార్టీ సంయుక్త ఆధ్వర్యంలో వైకాపాను ఎదుర్కొనేందుకు రంగం సిద్ధం అయినట్లు తెలుస్తోందన్నారు. ఈ క్రమంలో జనసేన అభ్యర్థులుగా ఏ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్నప్పటికీ జనసేన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత జన సైనికులపై, వీర మహిళలపై ఉందన్నారు. జనసేన ని గమనం నేటి రాజకీయాలలో ఒక ప్రభంజనం అవుతుందని, ఆ ప్రభంజనానికి జనసేన నికి అండగా జనసైనికులు నిలవాల్సిన గురు తార బాధ్యత నెలకొందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమైన 5 తీర్మానాలు నిర్ణయించారు. వాటిలో రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమానులు అందరూ ఏకధాటిగా పవన్ కళ్యాణ్ మాటకు కట్టుబడి ఉండాలని సూచించారు. జనసేన బలపరిచిన అభ్యర్థుల విజయం కొరకు ముందుకు సాగాలని తీర్మానించుకున్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులు 2014లో పనిచేసిన ప్రతి కుటుంబాన్ని స్వయంగా కలిసి జనసేన బలపరిచిన అభ్యర్థులను విజయం సాధించేందుకు సహకారాందించాలని కోరాల్సి ఉందన్నారు. జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాలలో ప్రతి ఇంటికి జనసేన అని అమలుపరిచిన మేనిఫెస్టోను తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు టోనీ బాబు సేవలను ప్రశంసిస్తూ, ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ నగరం నుండి అలీ, విజయవాడ నుండి బి .చెంచు, రామకృష్ణ, ఒంగోలు నుండి సురేష్, వినుకొండ నుండి శివ, సూళ్లూరుపేట నుండి శేఖర్, నెల్లూరు నుండి లక్ష్మి ,ప్రవీణ్, కర్నూలు నుండి కొండ విజయ్ తదితరులతోపాటు లాయర్ మురళి, టీచర్ శ్రీనివాసులు, నెల్లూరు రూరల్ నుండి శ్రీపతి రాము, రాము, భాను, భీమారావు, సుబ్బు, సర్వేపల్లి నుండి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వై.వి సుబ్బారెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే కెలివేటి. వైసిపి నేతలు







### మోసకారి చంద్రబాబు నాయుడు ని. నయవంచకుడు పవన్ కళ్యాణ్ ని ఈ రాష్ట్రము నుండి తరిమి కొట్టడానికి మేము సిద్ధం.

### మేము సిద్ధం జగనన్న కోసం ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, ఎన్డిసిసిబి చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైసీపీ నేతలు.

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్.** టిటిడి బోర్డు మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలిసి నెల్లూరు ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి శాలబాలతో ఘనంగా సన్మానించి స్వాగతం పలికారు. ఆదివారం. రేణిగుంట విమానాశ్రయం నుండి గూడూరు నియోజకవర్గం కోట మండలం. కోటలో సామాజిక సాధికార బస్సుయాత్ర లో పాల్గొనటానికి వెళుతున్న టిటిడి బోర్డు మాజీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డిని పెళ్లకూరు మండలం తాల్వాయిపాడు వద్ద గల హైవే క్రాస్ హొటల్ వద్ద సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య . నెల్లూరు జిల్లా ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి తో కలిసి ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ వైసిపి నేతలు ఆయనను శాలువాలతో సన్మానించి స్వాగతం పలికారు. అనంతరం హైవే క్రాస్ హొటల్లో ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి . ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. కామిరెడ్డి రాజారెడ్డి. మరియు ముఖ్య నేతలతో ఆయన సమావేశమై రానున్న ఎన్నికల వ్యూహం గురించి చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే తో కలిసి నియోజకవర్గ నాయకులు వైసిపి జెండాలతో. సిద్ధం .ప్లే కార్లతో మేము సిద్ధం మేము సిద్ధం అంటూ నినాదాలతో ప్రతిపక్షాలకు చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గెలివేటి సంజీవయ్య మాట్లాడుతూమోసకారి చంద్రబాబు నాయుడు ని. నయవంచకుడు పవన్ కళ్యాణ్ ని ఈ రాష్ట్రము నుండి తరిమి కొట్టడానికి మేము సిద్ధం అని పిలుపునిచ్చారు. అనంతరం ఎన్డిసిసిబి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ రాబోవు 2024 ఎన్నికలలో ప్రతిపక్షాలను తరిమికొడుతూ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలను అందిస్తున్న జగనన్న పాలన కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేసే రాష్ట్రంలో వైసిపి జెండా రెపరెపలాడే విధంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. జగనన్న పాలనలో పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకుంటున్న పెత్తందార్లపై యుద్ధానికి సిద్ధం పేదలకు జరుగుతున్న మంచిని అడ్డుకునేందుకు జెండాలు జతకట్టే టీడీపీ, జనసేన దోపిడీదారులపై యద్ధానికి సిద్ధం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ తంబి రెడ్డి జనార్దన్ రెడ్డి. నాయుడుపేట ఎంపీపీ పురుగుల ధనలక్ష్మి. నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక. వైసిపి నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి. ఓజిలి మండల అధ్యక్షుడు పాదత్తి హరినాద్ రెడ్డి. మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి. వైసిపి సీనియర్ నాయకులు బైన మల్లికార్జున్ రెడ్డి. ప్రభుత్వ ఆసుపత్రి డైరెక్టర్ చేవూరు చెంగయ్య. వైసిపి సీనియర్ నాయకులు తుమ్మూరు మోహన్ రెడ్డి. సచివాలయ అర్బన్ కన్వీనర్. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ చదలవాడ కుమార్. నాయుడుపేట మండల సచివాలయ కన్వీనర్ వైసిపి తిరుపతి జిల్లా కార్యదర్శి ఓట్టూరు కిషోర్ యాదవ్. వైసిపి నాయుడుపేట పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కటకం జయరామయ్య. వైసీపీ నాయకులు పేర్నాటి రాహుల్. మున్సిపల్ కౌన్సిలర్ దారా రవి. మున్సిపల్ కౌన్సిలర్ పాలేటి నాగార్జున. కౌన్సిలర్ షేక్ షబ్బీర్. కౌన్సిలర్ సరిత. మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ షేక్ జరీనాబి. అన్నమేటి చంద్ర రెడ్డి. వైసిపి నాయకులు కింగ్స్ వే టైలర్ షేక్ జిలాని. వైసిపి రాష్ట్ర మహిళ కార్యదర్శి ఈద రత్నశ్రీ. వైసిపి మహిళ కమ్మని. వైసిపి కార్యకర్త శాంత కుమార్. వైసిపి కార్యకర్త దక్కిలి కృష్ణ. షేక్ రహంతుల్లా. ఓజిలి మండల వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం గ్రామంలో భారత్ వికసిత సంకల్పయాత్ర.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం లో భీమవరం గ్రామంలో ఆదివారం నాడు వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉండే మండల అధికారులు, స్థానిక సెక్రటరీలు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు, స్థానిక అగ్రికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ రుణాలను ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే బిజెపి నాయకులు బొల్ల కాయల విజయభాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆశ చెంచు కృష్ణయ్య, నంది మండలం చంద్రారెడ్డి, పుట్టు సూరిబాబు మొదలైన వారు పాల్గొనడం జరిగింది.

5AD26/Em

**ANDHRA PRADESH STATE WAQF BOARD**

(4th Floor, Imdadghar Complex, Kaleswarirao Market, Vijayawada)

No.39/Regn/SBJ/2022 Date:11-01-2024

**NOTIFICATION**

A Proposal has been received from Janab Syed Karimulla, S/o SD.Masthan Saheb, Annamedu Village, Naidupeta Mandal of Tirupati District for registration of Madeena Masjid situated in Sy.No.129-4 with an extent of 61.35 Ankhanams or 491.28 Square Yards at Annamedu Village, Naidupeta Mandal of Tirupati District. This property was purchased by Sri.Mastan Saheb, S/o Late Khasim Saheb under valid sale deed. After verification of the record, Waqf Board decided to register the property as Waqf U/S 36 & 37 of the Waqf Act 1995.

Therefore, any person(s) having claims and objections in any manner for registration of above said institution may file their claims and objections along with documentary evidence with a period of (15) fifteen days from the date of the notification, failing which further process will be taken as per records available in this office to register the property U/Sec. 36 of the Waqf Act, 1995 and no claims will be entertained after prescribed period.

**Sd/- CHIEF EXECUTIVE OFFICER**

# నెల్లూరులో రా.. కదలిరా...





### -ఆత్మకూరులో పద.. పోదాంపద...

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** నెల్లూరులో ఆదివారం తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబునాయుడు రా ..కదలిరా.. కార్యక్రమం నిర్వహించగా ఆత్మకూరులో ఆపార్టీ నాయకులు పద..పోదాంపద.. అంటూ తరలివెళ్ళారు. నియోజకవర్గంలోని మండలాలవారీగా ఆయా మండలాల తెలుగుదేశం నాయకుల ఆధ్వర్యంలో పార్టీప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధికంగా తరలివెళ్ళారు. ఆత్మకూరునుండి పట్టణ టిడిపి అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, రాష్ట్ర తెలుగుమహిళ కార్యదర్శి పులిమి శైలజారెడ్డి, మండల టిడిపి అధ్యక్ష,కార్యదర్శులు సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కరరెడ్డి, జిల్లా తెలుగుయువత నాయకుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడుల ఆధ్వర్యంలో ప్రత్యేక వాహనాల్లో ఆపార్టీకిచెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు నెల్లూరుకు తరలివెళ్ళారు. వారంతా ఆత్మకూరుపట్టణ బైపాస్‌రోడ్డులోని శ్రీశ్రీశ్రీ అభయాంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకొని అనందోత్సాహాలతో జై తెలుగుదేశం అంటూ దిక్కులుపిక్కటిల్లేలా నినాదాలు చేస్తూ చంద్రబాబునాయుడు నాయకత్వానికి జైకొడుతూ తరలివెళ్ళారు. అందరూ పార్టీ కండువాలు, జెండాలు చేతబూని విక్టరి చిహ్నం చూపుతూ కేరింతలు కొండతూ నెల్లూరుకు తరలివెళ్ళారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు చంద్రారెడ్డి, శైలజారెడ్డి, చౌదరి, విజయభాస్కరరెడ్డి, వెంకటేశ్వర్లునాయుడు తదితరులు మాట్లాడుతూ నెల్లూరులో తమ పార్టీ అధినేత రాకదలిరా పేరుతో నిర్వహించే బహిరంగసభలో రానున్న ఎన్నికలకు సమరశంఖం పూరించనున్నారని, ఆ స్ఫూర్తితో తాముకూడా ఆత్మకూరు నియోజకవర్గంలో సమాయత్తమవుతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం అనంతసాగరం మండల అధ్యక్షుడు సడ్డా రవీంద్రారెడ్డి, పార్టీ నాయకులు తోడేటి వెంకటయ్య, తోడేటి పెంచలయ్య, వడ్లమూడి వజ్రమ్మ, గోరీ షబ్బీర్, పాలేటి రమణారెడ్డి, దాసరి మధుసూధనరావు, వై.సురేష్‌రెడ్డి, దాసరి బాలకృష్ణ, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబును స్వాగతించిన ఆనం





**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రా..కదలిరా... కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆదివారం నెల్లూరుకు విచ్చేసిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడుకు మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ధనంగా స్వాగతం పలికారు. చంద్రబాబునాయుడుకు శాలువావేసి పుష్పగుచ్ఛం అందజేసిన రామనారాయణరెడ్డి స్వాగతం పలికారు. దివంగత నేత ఆనం వివేకానందరెడ్డి తనయుడు, మాజీ కార్పోరేటర్ ఆనం రంగమయూర్‌రెడ్డి కూడా చంద్రబాబునాయుడుకు శాలువావేసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. ఆత్మకూరుకు చెందిన ఆనం అనుచర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కూడా చంద్రబాబునాయుడుకు ఘనస్వాగతం పలికారు.

## సాహిత్యయుగంలో విరాజిల్లుతున్న కవిత్వం

### "మంచిమాట"లో "అన్నపురెడ్డి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రపంచం ఒక సాహితీ ఉద్యానవనంగా మారిందని, అందులో కవిత్వం నిత్యనూతనంగా విరాజిల్లుతోందని ప్రముఖ సాహితీవేత్త, కవి, తెలుగుపండిట్, తెలుగుభారతిసేవాసమితి ప్రధానకార్యదర్శి అన్నపురెడ్డి పెద్ద వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులో తెలుగుభారతిసేవాసమితి ఆధ్వర్యంలో ప్రతినెలా ఆదివారం మంచిమాట కార్యక్రమం నిర్వహిస్తుండడం ఆనవాయితీగా సాగుతోంది. ప్రముఖులను వక్తలుగా ఆహ్వానించి వారిచేత వివిద అంశాలగురించి అందరికీ వివరించి అవగాహన కల్పిస్తుంటారు. అందులోభాగంగా ఆదివారం స్థానిక మేధా ఆంగ్లమాధ్యమ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మంచిమాట కార్యక్రమంలో అన్నపురెడ్డి పెద్ద వెంకటరెడ్డి ప్రధానవక్తగా పాల్గొని "కవనవిహారకేంద్రం-ఖంఢకావ్యం" అనే అంశంపై తనదైన వినూత్న శైలిలో ప్రసంగించారు. ప్రపంచం ఒక ఉద్యానవనంగా మారిందని, అందులో సాహితీ సేద్యం చేస్తున్న కవి కర్షకులు పాఠకులకు ఆనందాన్ని, సందేశాన్ని అందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నిత్యనూతనమై కవిత్వం విరాజిల్లుతోందని అన్నపురెడ్డి వెల్లడించారు. ఏ భాషా సాహిత్యానికి తీసిపోని విధంగా తెలుగుతోటలో విరిసిన కావ్యసుమ పరిమళాలను ప్రాచీనకాలంలో ఇతిహాసాలు, పురాణాలు, శతకాలు వెదజల్లితే ఆధునికయుగంలో పాశ్చాత్య సాహితీసాంగత్య ప్రభావంతో పుట్టుకొచ్చిన ఎన్నో నూతన ప్రక్రియలు కూడా తెలుగునేలను సుసంపన్నం చేశాయన్నారు. అలాంటి వాటిలో ఇంగ్లీష్ సాహిత్యంలో సానెట్ అనే పదానికి తెలుగులో వచ్చిన ప్రక్రియ ఖంఢకావ్యం భావప్రధానమై భక్తిని, దేశభక్తిని, ప్రణయతత్వాన్ని, ప్రకృతిప్రదీప్తులను, అమలిన శృంగారాన్ని, సామాజికరుగ్మతలను కవితా వస్తువులుగా చేసుకొని చదువరులను ,పామరశ్రోతలను కూడా పరవశింపజేసే ఆధునిక కవితా ఇంద్రజాలం ఖంఢకావ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. గురజాడ పూర్ణమ్మ తొలిఖంఢకావ్యంగా చెబుతూ రాయప్రోలు, విశ్వనాథసత్యనారాయణ, దువ్వూరురామిరెడ్డి లాంటి కవులతో మెరిసి, జంధ్యాల పాపయ్యశాస్త్రి, గుర్రం జాషువా కలం కళలతో మురిసిపోయిందన్నారు. సోదాహరణ పద్యాలతో ప్రేక్షకులకు నవరసభరిత ఇష్టమృష్టాన్న సాహితీ భోజనం పద్యాలు మరియు కమ్మని పాటలతో అందించారని వెంకటరెడ్డి వెల్లడించారు. ఈకార్యక్రమంలో తెలుగుభారతిసేవాసమితి అధ్యక్షుడు సోమవరపు సుబ్బరాయుడు, గౌరవాధ్యక్షుడు గోవిందరెడ్డి, సమితి ప్రతినిధులు వెలిశెట్టి నారాయణరావు, కలిశెట్టి రవీంద్రకుమార్,ఎస్.వి. చలమయ్య, కె.వి.శేషారెడ్డి, ఒమ్మిన సుబ్రహ్మణ్యం, కె.వి.శేషారెడ్డి, కొల్లా వెంకటేశ్వర్లు, జి.రామిరెడ్డి, నరశింహారెడ్డి, రామయ్యస్వామి, ఓంకారం శ్రీనివాసరాజు, వెంకురెడ్డి, వెంకయ్య, తేజ, సుబ్బారెడ్డి, పలువురు ఉపాధ్యాయులు,విశ్రాంత ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావసరాలకనుగుణంగా పనిచేసేదే తమ ప్రభుత్వం





### -రోడ్డుపనులకు శ్రీకారం

### -ఎమ్మెల్యే "మేకపాటి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రజల అవసరాలను గుర్తించి తదనుగుణంగా పనిచేసేదే తమ వైసిపి ప్రభుత్వం అని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరుపాళెం కూడలినుండి ఉదయగిరి నియోజకవర్గంలోని వింజమూరు వరకు 9కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణపనులకు విక్రమ్‌రెడ్డి ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డితో కలిసి భూమిపూజ చేశారు. అధికారుల ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలతో ఎమ్మెల్యే ఈపనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడే ఈరోడ్డు పనులకు 9కోట్ల రూపాయలు మంజూరుచేయించి పనులు ప్రారంభించామన్నారు. తమ ప్రభుత్వం ప్రజల అవసరాలను గుర్తించి తదనుగుణంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కార్యాచరణ రూపొందిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయగిరి వైసిపి ఇన్‌చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలోపే ఈరోడ్డు పూర్తయ్యేలా వేగవంతం చేయనున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, మండలాధ్యక్షుడు, జిల్లా మండలాధ్యక్షుల సంఘ అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, షేక్ సర్దార్,కౌన్సిలర్లు చెరుకూరు కామాక్షయ్యనాయుడు, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, వైసిపి నాయకులు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, సయ్యద్ జమీర్‌బాషా, కొపోలు చిన్నపురెడ్డి, గంగాధర్‌రెడ్డి, నలిశెట్టి శ్రీనయ్య, కొండా వెంకటేశ్వర్లు, కలామ్, రహీమ్, ఆత్మకూరు, ఉదయగిరి ప్రాంతాలకు చెందిన పలువురు వైసిపి నాయకులు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి. చలో విజయవాడ జయప్రదం చేయండి- బి టి ఏ



**కావలి మేజన్ న్యూస్:** కావలిలోని బిటిఏ ప్రాంతీయ కార్యాలయంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ చలో విజయవాడ పాంప్లెట్ల ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర ఉపాధ్యక్షులు పి లక్ష్మయ్య చేతుల మీదుగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ ఉపాధ్యాయుల ఎన్నో సమస్యలను ప్రభుత్వం పక్కన పెట్టి ఉందని వాటి సాధన కోసం బీటీఏ మూడు దశల కార్యక్రమం చేపట్టి మొదటి దశ విజయవంతం చేశామని రెండో దశ 30వ తేదీ జిల్లా స్థాయిలో చేస్తున్నాము. అప్పటికి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకపోతే ఫిబ్రవరి 5వ తేదీ విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. నెల్లూరు జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మాట ఇచ్చిన ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలని దానికి ఎలాంటి ప్రత్యామ్నాయాలు చూడకూడదని, 2003 డీఎస్సీ వారికి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పాత పెన్షన్ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కార్యదర్శి వై బ్రహ్మయ్య మాట్లాడుతూ, 12వ పిఆర్సి వెంటనే అమలు చేయాలి. 30% ఐ .అర్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం ఆనందరావు మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి శివరామయ్య మండలాల అధ్యక్షులు చెక్కా రవి జ్ఞాన శేఖర్, పి సదాశివయ్య, ప్రధాన కార్యదర్శులు పి శివకృష్ణ బి.రోశయ్య, కొండాపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఖాదర బాషా, చిట్టేటి శ్రీనివాసులు ఆర్ కోటేశ్వరరావు బి అశోక్, బి నాగేంద్ర, పదర్ల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎంపీ ఆదాల ప్రభాకర్రెడ్డి, మేయర్ స్రవంతి జయవర్ధన్



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ధనలక్ష్మిపురం జడ్పీ హైస్కూల్లో వైసీపీ నాయకులు స్రవంతి జయవర్ధన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు,నగర మేయర్ స్రవంతి జయవర్ధన్, మాజీ న్ డి సి సి బ్యాంకు చైర్మన్ ఆనం విజయ్ కుమార్ రెడ్డి గారు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ ఎల్వీ ప్రసాద్ ఇనిస్టిట్యూట్ సహకారంతో ఈ ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా మంచి కార్యక్రమమన్నారు. కంటికి సంబంధించిన సమస్యలు ఉంటే ఇక్కడే మందులు ఇవ్వడం,ఉచితంగా కంటి అద్దాలను కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. శుక్లాలు ఇంకా పెద్ద సమస్యలు ఉన్నవారికి ఎల్.వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారు ఉచితంగా ఆపరేషన్ చేస్తారన్నారు. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్న మేయర్ స్రవంతి జయవర్ధన్ గారికి అభినందనలు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా ఎన్నో నిర్వహించి పేద ప్రజలకు ఉపయోగపడాలని సూచించారు. ఈ సందర్భంగా నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ మాట్లాడుతూ ఈరోజు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని రాజకీయాలంటే కేవలం బహిరంగ సభలు ధర్నాలు మాత్రమే కాకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రజలకి ఉపయోగపడే విధంగా వైద్య శిబిరాలు, సేవ కార్యక్రమాలు నిర్వహించాలి అని మేయర్ ఆకక్షించారు .ఈ కార్యక్రమం నిర్వహించడానికి సహాయ సహకారాలు అందించిన ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి కంటి వైద్య శిబిరాలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి గారు ఏఎంసీ చైర్మన్ కోటేశ్వర్ రెడ్డి గారు మాజీ ఏం సి చైర్మన్ ఏసు నాయుడు గారు, హై స్కూల్ చైర్మన్ ఓబుల్ రెడ్డి, వెంకటేష్, ప్రసాద్ రఘురామిరెడ్డి, నాగేశ్వరరావ, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో దేసు విజయ్ కుమార్ కి ఘన సత్కారం.



**నెల్లూరు మేజర్ న్యూస్:**ప్రముఖ వ్యాపారవేత్త 'హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా' నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేసు విజయ కుమార్ కు 'భారత ప్రభుత్వ ఆహార సంస్థ ' కన్సల్టేటివ్ కమిటీ మెంబర్ గా పదవి వచ్చినందుకు ఏ.పీ ఎమ్మార్పీఎస్ నెల్లూరు సిటీ ప్రెసిడెంట్ పైడిపాటి చరణ్ తేజ, జిల్లా యూత్ ప్రెసిడెంట్ మర్లపాటి హరిప్రసాద్, ఆర్యవైశ్య యువనాయకులు గుబ్బ రాము, వారి మిత్రబృందం ఆయనను ఘనంగా సత్కరించింది. ఆదివారం నెల్లూరు నవాబుపేట లక్ష్మీ సాయి నగర్ లోని ఆయన స్వగృహంలో ఎమ్మార్పీఎస్ నేతలు, వారి కార్యకర్తలు , యువత అధిక సంఖ్యలో పాల్గొని దేసు విజయ్ కుమార్ ను సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సిటీ ప్రెసిడెంట్ చరణ్ తేజ మాట్లాడుతూ స్నేహశీలి, మృదు స్వభావి అయిన దేసు విజయ్ కుమార్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని తాము కోరుకుంటున్నామన్నారు. ముందుగా ఎస్బిఎస్ కళ్యాణమండపం నుంచి బ్యాండుమేళాలు, డప్పు వాయిద్యాలతో ర్యాలీగా లక్ష్మీ సాయి నగర్ వరకు వచ్చిన యువకులు విజయ్ కుమార్ ఇంటి వద్ద పూలమాలలు శాలువాలతో సన్మానించారు. యువత ఉద్దేశించి విజయ్ కుమార్ మాట్లాడుతూ తనను సత్కరించిన యువకులకు ఏ అవసరం వచ్చిన తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు.

# వైయస్ జగన్ అభివృద్ధి చేశారు..... వచ్చే ఎన్నికల్లో ఆదరించండి.

## కృష్ణపట్నం గ్రామస్తులకు రాష్ట్రమంత్రి కాకాణిపిలుపు.



**ముత్తుకూరు, జనవరి 28( మేజర్ న్యూస్)** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని కృష్ణపట్నం గ్రామంలో కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని కృష్ణపట్నం ప్రజలు ఆదరించి ఓట్లు వేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన కృష్ణపట్నం గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. స్థానిక ఉప సర్పంచ్, అధికార పార్టీ సీనియర్ నాయకులు రాగాల వెంకటేశ్వర్లు నేతృత్వంలో మంత్రి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను నిర్వహించారు. సర్పంచ్ మోచర్ల వజ్రమ్మ ,మండల పార్టీ అధ్యక్షులు మెట్టా విష్ణు వర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, గ్రామ సచివాలయాల కన్వీనర్ నెల్లూరు శివప్రసాద్, మాజీ సర్పంచ్ రాగాల వెంకటరత్నం, మాజీ ఎంపీటీసీ సభ్యులు కారంచేటి శివరామ ప్రసాద్ శర్మ , వైకాపా సర్పంచ్లు ఆలపాక శ్రీనివాసులు, అన్నాబత్తిన కృష్ణవేణి, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు విచ్చేశారు. 120 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, మరో 120లక్షలతో నిర్మాణం పూర్తయిన డ్రైనేజీ కాలువలు , దళితవాడలో 14 లక్షల రూపాయలతో రక్షిత మంచినీటి పథకం, ఇంటింటికి త్రాగునీటి కొళాయి అందించే ప్రక్రియలో జల జీవన్ మిషన్ ద్వారా సుమారు 86 లక్షల రూపాయలతో చేపట్టిన పనులు, గోపాలపురం నందు గ్రామ పంచాయతీ నిధులు 82 లక్షలతో నిర్మించిన డ్రైనేజీ కాలువలు మంత్రి ప్రారంభించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద జరిగిన సభలో మంత్రి మాట్లాడారు . కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ తరలిపోతుందంటూ చేస్తున్న ప్రచారం చూస్తుంటే నవ్వొస్తుందన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అనేక ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్నారు. ప్రజలంతా అభివృద్ధి సంక్షేమ దృష్టిలో పెట్టుకొని అధికార పార్టీకి అండగా నిలవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్ కుమార్, గ్రామ సచివాలయం డి డి ఓ మస్తానయ్య, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గుడి ఉదయభాస్కర్ రెడ్డి ,వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కామిరెడ్డిని కలసిన చెంబేడు వైసీపీ నాయకులు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**నెల్లూరుజిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి ని చెంబేడు వైసీపీ నాయకులు ఒబ్బు వెంకటరత్నం చిల్లకూరులోని అయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు.చెంబేడు గ్రామంలోని రైతులకు నీటి సదుపాయం కల్పించాలని వారిని కోరారు.ఇటీవల కురిసిన వర్షానికి రైతులు పంటపొలాలకు నీరు అందగా రెండునెలలు గడిచే సరికి ఎక్కడి పొలాలు అక్కడ ఎండిపోయే పరిస్థితి ఉందని ఫిర్యాదు లో పేర్కొన్నారు. రైతులకు సకాలంలో పంటపొలాలకు నీరు అందకపోతే రైతులు రానున్న రోజుల్లో తీవ్రంగా నష్టపోయే పరిస్థితి వస్తుందని తమ గోడును వెళ్ళబోసుకున్నారు.రైతులు బాగుండాలంటే వెంటనే తెలుగుగంగ నీరు కానీ స్వర్ణముఖి నీళ్లు కానీ తక్షణమే విడుదల చేయాలని వారిని కోరారు.ఈ విషయమై స్పందించిన ఎన్.డి.సి.సి.బి చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అధికారులలతో ఈ విషయంపై చెంబేడు గ్రామ రైతులు బాగుండాలని ఉద్దేశంతో పంటపొలాలకు నీటి సౌకర్యం కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులకు గట్టి హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో మండల పరిషత్ అధ్యక్షులు పోలంరెడ్డి శేఖర్ రెడ్డి, వైస్ ఎంపిపి బెల్లపు వెంకటరాఘవరెడ్డి తదితరులు ఉన్నారు

# రా కదలి రా సభకు తరలిన నేతలు



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్.** నెల్లూరులో జరిగినతెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో జరగనున్న రా కదలిరా సభకు ఏఎస్పేట మండల టిడిపి నేతలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు ఏ.యస్.పేట మండల టిడిపి కన్వీనర్అబ్బూరి రమేష్ నాయుడు ఆధ్వర్యంలో ప్రతి గ్రామం నుండి నాయకులు,కార్యకర్తలు కార్లు, ఆటోలు,బైకులలో ర్యాలీగా నెల్లూరు సభా ప్రాంగనానికి తరలి వెళ్లారుఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు నంది వివేకానంద రెడ్డి డాక్టర్ షేక్ ఖాజామియా పులిమి,సుధాకర్ రెడ్డి, వాకిచర్ల వీరప్రతాప్,మాజీ వైస్ ఎంపీపీ దేవరాల హొజరత్తయ్య,గుంపర్లపాడు మాజీ ఎంపీటీసీ సభ్యులు డి వెంకటేశ్వర్లు,ఏ.యస్ పేట బిట్ –2 ఎంపీటీసీ భర్త షేక్ అఫ్జాల్,పెద్దబ్బీపురం సర్పంచ్ మాధవ రెడ్డి, జమ్మవరం నాయకులు మాలేపాటి చక్రదర్, మక్కిన శ్రీహరి, వెంకటేశ్వర్లు, చెవుటూరి సురేష్,కైపు వెంకటరమణ రెడ్డి, కలాం ,నాగయ్య, మహబూబ్ బాషా,వెంకటస్వామి,హాసనపురం నాయకులు జామలుద్దీన్, బాదుల్లా,లాహిక్, సుభహాని, రసూల్ మండలంలోని వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# చిరంజీవి సేవా సంఘం వారి ఆర్థిక సహాయం.



**సూళ్లూరుపేట (మేజర్ న్యూస్):** తిరుపతి జిల్లా సూళ్లూరుపట పట్టణంలోని పాలవల్లి వారి వీధికి చెందిన శివకుమార్, భార్గవిల కుమారుడికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో చెన్నైలోని కంచి కామకోటి చైల్డ్ ట్రస్ట్ హాస్పిటల్ లో చేర్పించగా, బాబుకి గ్లంజ్మన్న త్రోబస్తెనియా అనే వ్యాధి సోకినట్లు వైద్యులు తెలిపారు. బాబుకు వైద్యులు ఖర్చులు నిమిత్తం సుమారు 25 లక్షల అవ్వచ్చని బాబు తల్లిదండ్రులకు తెలపగా వాళ్ళ ఆర్థిక పరిస్థితి బాగాలేనందువలన చిరంజీవి సేవా సేవా సంఘం వారు తెలుసుకొని బాబుకు వైద్యులు ఖర్చులకు సుమారు 15500వేల రూపాయలు బాబు తల్లిదండ్రులకు అందించడం జరిగింది. చిరంజీవి సేవా సంఘం అధ్యక్షుడు మా భాష మాట్లాడుతూ డాక్టర్ పద్మభూషణ్. చిరంజీవి గారి సేవ స్ఫూర్తితో ఈ సేవా కార్యక్రమాలు చేస్తున్నామని,బాబు త్వరగా కోలుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నామని తెలిపారు. అలాగే బాబు వైద్య ఖర్చులు కోసం మా వంతు సహాయం చేసామని దాతలు ఎవరైనా ముందుకొచ్చి ఆదుకుంటారని కోరుకుంటున్నామని పేర్కొన్నారు. బాబు కోసం మేమున్నామని ఆర్థిక సహాయం చేసిన చిరంజీవి సేవా సంఘం సభ్యులు అందరికీ బాబు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవ సంఘం సభ్యులు మాభాష, హరిబాబు, కోటి, శివకుమార్, భాను, ప్రసాద్, పాల్గొనడం జరిగింది.

## రా కదలిరా సభకు

## ముత్తుకూరు టిడిపి కార్యకర్తలు.



**ముత్తుకూరు, జనవరి 28 (మేజర్ న్యూస్)** నెల్లూరు జిల్లాలో ఆదివారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన రా కదలిరా సభకు ముత్తుకూరు మండల కేంద్రం నుంచి టిడిపి కార్యకర్తలు వెళ్లారు. స్థానిక పార్టీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ అబ్దుల్ షఫీ ఉల్లాఆధ్వర్యంలో కార్యకర్తలు అనుచరులు తరలి వెళ్లారు. వీరందరికీ షఫీ నాయకత్వం వహించారు. రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం ఏర్పడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరు రూరల్ నుండి

## జనసేన పార్టీలోకి చేరికలు



**నెల్లూరు మేజర్ న్యూస్** నెల్లూరు రూరల్ శ్రామిక నగర్ లోని గిరిజనులపై జరుగుతున్న దాడులను దౌర్జన్యాలను వ్యతిరేకించి వారికి అండగా నిలబడిన వీర మహిళ నాగరత్నం స్ఫూర్తి తో గిరిజన కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి వారికి పార్టీ కండువా కప్పి సాధరం గా పార్టీలోకి జనసేన జాతీయం మీడియా ప్రతినిధివేములపాటి అజయ్ స్వాగతించారు అన్ని వర్గానికి న్యాయం జరగాలని పోరాడే పవన్ కళ్యాణ్ జనసేన వీరమహిళలు నాయకులు పీడించబడుతున్న వర్గాల వారికి ఆదర్శంగా నిలవడం అభినందనీయం అని ఈ సందర్భంగా వారిని ప్రశంసించారు ఈ కార్యక్రమంలో జనసేన జాతీయ మీడియా ప్రతినిధి అజయ్,జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,వీర మహిళ నాగరత్నం తో పాటు సీనియర్ నాయకులు ఏటూరు రవి, కృష్ణారెడ్డి,నందిని యాదవ్,భారతి, సుబ్బమ్మ,అపర్ణ, హాసినా,రేణుక,కృష్ణవేణి భారతి,కస్తూరి,శ్రీహరి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రా కదలిరా సభకు తరలిన

## టిడిపి నాయకులు, కార్యకర్తలు.



**వరికుంటపాడు మేజర్ న్యూస్ :-** వరికుంటపాడు మండలం నుండి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బొల్లినేని వెంకట రామారావు నేతృత్వంలో నెల్లూరు జిల్లాలోని కోవూరు నియోజకవర్గంలో ఆదివారం జరిగిన రా కదలిరా సభకు వరికుంటపాడు మండలం నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గణ విజయం సాధిస్తుందని ఉదయగిరి శాసనసభ్యులుగా బొల్లినేని వెంకట రామారావు విజయం సాధించనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి పోకా మహేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ చంద్రా వెంకయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, గణేశ్వరపురం యువ నాయకులు పేరం సుధాకర్ రెడ్డి, పాలకొల్లు విజయభాస్కర్ రెడ్డి, గుర్రం గోపి, సుంకర రాధాకృష్ణ, కామేపల్లి శ్రీనివాసులు, యువ నాయకులు పత్తి రవి కుమార్ (జానీ), ఆరికొండ వెంకటరత్నం, నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు

# సామాజిక సాధికార యాత్రలో పాల్గొన్న తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్ కె అబ్దుల్ రెహామాన్.

## మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షులు వి ఖాదర్ బాషాకు పుష్పగుచ్ఛం అందజేసి,ఘన స్వాగతం.

**చిట్టమూరు మేజర్ న్యూస్**తిరుపతి జిల్లా,గూడూరు నియోజకవర్గం,కోటలో ఆదివారం నిర్వహించిన వైకాపా సామాజిక సాధికార యాత్రలో తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఎస్కే అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు. మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వి ఖాదర్ బాషా కు పుష్పగుచ్ఛం అందజేసి,ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల నుంచి చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించేందుకు చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయడంపై పార్టీ ముఖ్య నేతలు,ప్రజాప్రతినిధులు, సహకారం అందించిన పలుశాఖల అధికారులు, సిబ్బంది,నాయకులకు అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేసిన,చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించి క్యాడర్‌లో నూతన ఉత్తేజాన్ని నింపిన వైకాపా రీజినల్ కోఆర్డినేటర్,రాజ్యసభ సభ్యులు విజయ్



సాయిరెడ్డి, రాష్ట్ర కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్,తిరుపతి జిల్లా వైకాపా అధ్యక్షుడు నేదురు మల్లి రామ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ మేరీగ మురళీధర్, మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు వి ఖాదర్ బాషా లకు కృతజ్ఞతలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో గూడూరులో వైకాపా గెలుపు తథ్యమని,సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ బాధ్యతలు చేపడుతారని ధీమా వ్యక్తం చేశారు. బస్సుయాత్రను విజయవంతం చేసిన వాకాడు,కోట,చిట్టమూరు మండలాల వైకాపా నాయకులు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# భీమవరం గ్రామంలో భారత్ వికసిత సంకల్పయాత్ర.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తిరుపతి జిల్లా నాయుడుపేట మండలం లో భీమవరం గ్రామంలో ఆదివారం నాడు వికసిత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికంగా ఉండే మండల అధికారులు, స్థానిక సెక్రటరీలు, స్థానిక హెల్త్ అసిస్టెంట్లు, స్థానిక అగ్రికల్చర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం గ్రామాలకు ఇస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీ రుణాలను ప్రజలకు వివరించడం జరిగింది. అలాగే బిజెపి నాయకులు బొల్ల కాయల విజయభాస్కర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆశ చెంచు కృష్ణయ్య, నంది మండలం చంద్రారెడ్డి, పుట్టు సూరిబాబు మొదలైన వారు పాల్గొనడం జరిగింది

# మన మన బిడ్డల భవిష్యత్తును కాపాడగల వ్యక్తి చంద్రబాబు మాత్రమే -అబ్దుల్ అజీజ్



**నెల్లూరు మేజర్ న్యూస్** మన మన బిడ్డల భవిష్యత్తును కాపాడగల వ్యక్తి చంద్రబాబు మాత్రమేనని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గద్దెనెక్కినప్పటినుండి పంచభూతాలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆఖరికి కరోనా సమయంలో ఆక్సిజన్ అమ్ముకునే దౌర్భాగ్యస్థితికి దిగజారారని అన్నారు. రాజుకు అన్నం పెట్టే లక్షణం ఉండాలని మన రాజుకు మాత్రం అది లేదని, పేదలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లోని రద్దు చేశాడని అన్నారు. పేద ప్రజల కోసం ఎక్కువ ఇళ్ళను నిర్మించి గృహప్రవేశాలు చేసిన వాటిని ఈనాటికి ప్రజలకు అందించలేదని అన్నం పెట్టలేని వాడు ఇల్లు ఇవ్వలేని వాడు మంచి రాజు ఎలా అవుతాడని ప్రశ్నించారు. సొంత కుటుంబాన్ని రక్షించుకోలేని రాజు రాష్ట్రాన్ని ఏం రక్షించగలరని ప్రజలందరూ ఆలోచించి చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు.

# రా.. కదలిరా కార్యక్రమంలో పాల్గొన్న కావ్య క్రిష్ణారెడ్డి .

**కావలి మేజర్ న్యూస్:** నెల్లూరులోని ఎస్ విజిఎస్ కాలేజీ గ్రౌండ్స్ లో ఆదివారం జరిగిన రా.. కదలిరా బహిరంగ సభలో కావలి ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. పలువురు జిల్లా, నియోజకవర్గ నేతలతో కలసి ఆయన స్టేజి పై ఆశీనులైనారు. బహిరంగ సభకు విచ్చేసిన నారా చంద్రబాబు నాయుడు కి శాలువ కప్పి, బొకే అందజేసి సత్కరించారు. క్రిష్ణారెడ్డి ని ఆప్యాయంగా పలకరించిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భుజం తట్టి ధైర్యంతో ప్రోత్సహించారు.



# రా కదిలి రా సభ భారీగా తరలిన తెలుగు తమ్ముళ్లు

**కొండాపురం మేజర్ న్యూస్ ::::**మండలంలోని సాయి పేట పంచాయతీ పరిధిలో ఉన్న భీమవరపాడు గ్రామం నుంచి మాజీ సర్పంచ్ చాగంటి కృష్ణ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు మహిళలు టిడిపి అభిమానులు నెల్లూరులో పార్లమెంటులో బహిరంగ సభకు పెద్ద సంఖ్యలు తరలి వెళ్లారు అలాగే మండలం లోని కొమ్మిమర్రిగుంట వెలిగల్ల కొండాపురం ఎర్రబెల్లి గరిమినపెంట నుంచి తెలుగు తమ్ముళ్లు అభిమానులు కార్యకర్తలు వెళ్లారు



# నగరి నుండే పోటీ చేస్తా








**పచ్చ మీడియా కథనాలన్ని**

**పచ్చి అబద్ధం మంత్రి ఆర్కే రోజా.**

**పర్యాటక రంగంలో**

**ఆంధ్ర ప్రదేశ్ మూడవ స్థానం**

**మంత్రి రోజా**

**2024లో మరలా వైసీపీ దే హవా.**

**తడ మేజర్ న్యూస్** రాంబాబు 2024 ఎన్నికలలో నగిరి నుండి శాసన సభ్యురాలుగా పోటీ చేస్తానని కానీ పచ్చ మీడియా మాత్రం ఒంగోలు ఎంపీగా పోటీ చేస్తున్నట్లు తప్పుడు కథనాలు రాస్తున్నాయని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు రాబోవు ఎన్నికల్లో మరల వైసిపి ప్రభంజనమే ఉంటుందని ప్రజల మనసుల్లో మరల జగన్ ని సీఎంగా చూడాలని ఆంధ్ర ప్రజలు ఎదురుచూస్తున్న దాన్ని జీర్ణించుకోలేక చంద్రబాబు నాయుడు అండ్ కో ఎల్లో మీడియా తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని అన్నారు . ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో మూడవ స్థానంలో ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి రోజా పేర్కొన్నారు ఆదివారం తడ మండలం భీముని వారి పాలెం తీరంలోనున్న పులికాట్ లేక్యూ రిసార్ట్స్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక రంగంలో దేశంలోనే మూడవ స్థానం ఆక్రమించి ఉందని 2019 నుండి ఇప్పటివరకు 40 టూరిజం యూనిట్లను ప్రైవేట్ వారి భాగస్వామ్యంతో అందంగా తీర్చిదిద్ది పర్యాటక రంగాన్ని అభివృద్ధి పరచామని అన్నారు పర్యాటకరంగాన్ని అభివృద్ధి పరచడం ద్వారా పర్యాటకులకు ఆనందాన్ని యువతకు ఉద్యోగ అవకాశాల్ని ప్రభుత్వానికి ఆదాయాన్ని ఇచ్చే వనరుగా ప్రజలకు వినోదాన్ని ఇచ్చే రంగంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందిందని అన్నారు . మొదటగా ఏపీటీడీసీ పులికాట్ లేక్ యు రిసార్ట్స్ ను దీప స్థంబం వెలిగించి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యాటక రంగం అభివృద్ధి పరచటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కృషి ఎంతో ఉందని ఆమె అన్నారు ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పర్యాటక రంగాన్ని కూడా అభివృద్ధి పరుస్తున్నారని అన్నారు.తమిళంలో మాట్లాడి అలరించిన రోజా తడ మండలం దక్షిణ పల్లెల్లో తమిళం ఎక్కువగా మాట్లాడుతుండడంతో రిసార్ట్స్ ప్రారంభోత్సవానికి వచ్చిన రోజా తమిళంలో మాట్లాడుతూ (ఎల్లారం ఎప్పడి ఇరుక్కింగ నాన్ ఇంగే వందదుక్కు సందోషమా ఇరుక్కు ) నేను ఇక్కడికి రావడం చాలా సంతోషంగా ఉందని అందరూ ఎలా ఉన్నారని తమిళంలో మాట్లాడి అందర్నీ అలరించారు ఈ కార్యక్రమంలో రూప్ వెస్ట్ ఎండి శ్రీధర్ నారాయణ సీఈవో స్వామి జార్జ్ ఎంపీపీ కొలవి రఘు జడ్పిటిసి ఇందుమతి సర్పంచ్ గీతా ప్రకాష్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నారాయణ విద్యార్థులతో రాజకీయాలా ...??

**వైఎస్ఆర్సీపీ నెల్లూరు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మంగళపూడి శ్రీకాంత్ రెడ్డి**




**నెల్లూరు,మేజర్న్యూస్:** 1. నారాయణ నీ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం ఇప్పటికే నీ విద్యాసంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయులు రోడ్డున పడ్డారు.
2.. అభం శుభం తెలియని పసిబిడ్డ లైన విద్యార్థిని విద్యార్థులను నీ స్వార్థపు రాజకీయ ప్రయోజనాల కోసం బలి చేసే ప్రయత్నం మానుకో
3. నారాయణ విద్యాసంస్థల్లో విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రుల డేటా ఎందుకు చోరి చేస్తున్నారు...??
4. విద్యార్థుల కుటుంబ సభ్యుల డేటా చోరి చేసేందుకు నారాయణ తీవ్రయత్నం చేస్తున్నారు
5. ఇప్పటికే అనేక వేధింపులతో నారాయణలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు.
ఇప్పుడు ఈ బలవంతపు డేటా సేకరణ ఎవరి కోసం... నీ రాజకీయ స్వార్థం కోసమే కదా
6. విద్యార్థుల తల్లిదండ్రుల డేటా ఎందుకు సేకరిస్తున్నారో నారాయణ ప్రజలకు సమాధానం చెప్పాలి
7. ఈవిధానాన్ని వైఎస్ఆర్సిపి తీవ్రంగా ఖండిస్తుంది.
8. నారాయణ విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కుటుంబ వివరాలుతో కూడిన డేటాను నారాయణ ఎందుకు సేకరిస్తున్నారో... విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది
9. నారాయణ నువ్వు నీతి నిజాయితీ లేని రాజకీయాలు చేసేందుకు విద్యార్థులను అడ్డం పెట్టుకోవడం దుర్మార్గమైన చర్య
నీచపు రాజకీయలు చేయడం నారాయణకే చెల్లుతుంది
10. విద్యాసంస్థల ముసుగులో నైతిక విలువలు లేకుండా నీచమైన రాజకీయాలు చేస్తూన్న నారాయణ దిగజారుడుతనం మరోసారి బట్టబలైయింది
11. చదువు కోసం నారాయణ కాలేజీలకు వస్తే... పిల్లల తల్లిదండ్రుల వివరాలు సేకరణ నారాయణ ఎందుకు చేస్తున్నట్లు వివరించాలి

# సామాజిక సాధికార బస్ యాత్ర సూపర్ సక్సెస్



**డిప్యూటీ సిఎం నారాయణ స్వామి**

**కిక్కిరిసిన జన సందోహం**

**వైసిపి గెలుపుకు నాంది కోట నుండే అంటున్న వైసీపీనాయకులు, శ్రేణులు**

**కోట, మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట పట్టణంలో ఆదివారము జరిగిన వైఎస్సార్సీపీ సామాజిక సాధికార బస్ యాత్ర సూపర్ సక్సెస్ అయ్యిందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి నారాయణ స్వామి పేర్కొన్నారు.ముందుగా డాక్టర్ అంబేడ్కర్, వైఎస్ రాజశేఖరరెడ్డి, సామజిక సంస్కర్తలు కు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగమురళీధర్ను గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజలకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాష్ట్రంలో జరగనంత అభివృద్ధి సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలవుతున్నాయని దానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృఢ సంకల్పమేనన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీలను అక్కున చేర్చుకొని వారికి రాజకీయ పదవులతో అధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. నా ఎస్సీ ,నా ఎస్టి ,నా బిసి, నా మైనారిటీ అంటూ వాళ్ళ అభ్యున్నతికి ,అభివృద్ధికి వాళ్ళ సంక్షేమానికి పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పాలనంత మోసం ,దగా ,కుట్రతో కూడుకున్న పాలనఅని ..జగనన్న పాలన నీతి ,నిజాయితీ, అభివృద్ధి , సంక్షేమం,విశ్వసనీయత కు మారుపేరని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కొరకు పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమ్మ ఒడి గోరుముద్ద ,విదేశీ విద్య , విద్యా దీవెన ,వసతి దీవెన,లాంటి ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టిన మహనీయుడు మన ముఖ్యమంత్రి అని అనిల్ కుమార్ యాదవ్ కొనియాడారు. గూడూరు నియోజకవర్గ అభ్యర్థిగా మంచివాడు సౌమ్యుడు మేరీగా మురళి అన్న పోటీ చేస్తున్నాడని అన్నను నేదురుమల్లి ,నల్లపురెడ్డి కుటుంబాల సహకారంతో మేరుగ మురళి అన్న అత్యధిక మెజారిటీ సాధించాలని వైసీపీ శ్రేణులను కోరారు. కోట, వాకాడు, చిట్టమూరు ,చిల్లకూరు మండలాలకు చెందిన బడుగు బలహీన వర్గాల ముస్లిం ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు, వేణుంబాక విజయసాయిరెడ్డి, కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగా మురళీధర్, ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి,కోట మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి,వైయస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి పేర్లేటి శ్యాంప్రసాద్ రెడ్డి ,వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి, కోట సర్పంచ్ ఇండ్ల వెంకటరమణమ్మ,నెల్లూరు నగర మేయర్ స్రవంతి, పోనక దేవసేనమ్మ, ఎరటపల్లి మధుసూదన్ రెడ్డి, కొడవలూరు దామోదర్ రెడ్డి, గురు స్వామి, వంకా రమణయ్య,ఎంపీటీసీలు జడ్పీటీసీలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి అధినేత చంద్రబాబును సత్కరించిన పనబాక దంపతులు.



**నెల్లూరు మేజర్ న్యూస్:** టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడుని పనబాక దంపతులు ఘనంగా సన్మానించారు. నెల్లూరు నగరంలోని స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి కాలేజీ ప్రాంగణంలో ఆదివారం జరిగిన "రా కదలిరా"కార్యక్రమంలో భాగంగా నారా చంద్రబాబు నాయుడును పనబాక దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న రాజకీయాల పరిస్థితులు నేపథ్యంలో టిడిపి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని పేర్కొన్నారు